## మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్ఓ

కొడంగల్,నవంబర్ 5ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్‌లోని మాడల్ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. ఆదివా రం పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశా లలోని మోడల్ పోలింగ్ కేంద్రంతో పాటు మహిళా పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరాలను అడిగి తెలుసుకు న్నారు. నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు,5 ఉమెన్ స్టాఫ్ మెనేజ్డ్ పోలింగ్ కేంద్రాలు, ఒకటి పీడబ్ల్యూడీ మేనేజడ్ పోలింగ్ కేం ద్రంతో పాటు ఒకటి యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి బి.విజయ్ కుమా ర్,ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



కొడంగల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ఓ

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కొడంగల్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే

కొడంగల్,నవంబర్ 5ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకువెళ్ళి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలతో పాటు మండల పరిధిలోని అంగడిరైచూర్, బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారం తదితర గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు.కొడంగల్‌ను గత పాలకులు విస్మరించడంతోనే అన్నిరంగాల్లో వెనుకబడిందని,తాను ఎమ్మెల్యేగా 5 ఏళ్ళ కాలంలో సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ ప్రోత్సహంతో అనేక వేలకోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానని, మరో సారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధితో కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాని అన్నారు.ఒకపక్క అభివృద్ధి,మరోపక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తు అన్ని వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని చెప్పారు.కాగా కొడంగల్,దౌల్తాబాద్ మండలాల పరిధిలోని అంగడిరైచూర్‌లో 3గురు కాంగ్రెస్ వార్డు సభ్యులతో పాటు మరో 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సర్పంచ్ గోవిందు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ఘట్‌కేసర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ

### కాంగ్రెస్, బిజెపిల మాటలు ప్రజలు నమ్మరు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: మంత్రులు

ఘట్‌కేసర్, నవంబర్ 5, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల కోసం అనేక స ంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర హోంమంత్రి మహమూ ద్‌అలీ, రాష్ట్రకార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిలు పేర్కొన్నారు. ఘ ట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో వారు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపిలు ప్రజలను మోస ం చేసి ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పిస్తున్నాయని ఓటర్లు వారిని నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుభీమా, ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతు ఋణమాఫీ, గొర్రెలు, చేపల పంపిణీ, సీఎం సహాయనిధి, కేసీఆర్ కిట్ వంటి అనేక పథకాలను అమలు చేసిందని ప్రజలు తిరిగి బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఎంతో మేలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన మంజూరు చేసినప్పటికి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం చేసిందరని గత దశాబ్దకాలంగా ఆర్‌ఓబీ ఆగిపోతే సీఎం తో మాట్లాడి తిరిగి టెండర్ వేయించి వంతెన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధి బీఆర్ఎస్‌తో సాధ్యమవుతుందని మేడ్చల్ నియోజకవర్గంలో తిరిగి గులాబి జెండా ఎగురవేయాలని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, కౌన్సిలర్లు చ ందు పట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, షేక్‌జహంగీర్, బండారి వసంత, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా, బొట్టు అరుణ, బొక్క సురేందర్‌రెడ్డి, పలె అరుణ, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, మాజీ సర్పంచ్ కె.పెర్సీబాయి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ నరేశ్‌గౌడ్, వార్డు కమిటీల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెగూరులో కాంగ్రెస్‌పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

## చేగూరులో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

### కాంగ్రెస్‌లో 300 మందికిపైగా చేరిక.. భారీ చేరికలతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

నందిగామ,నవంబర్ 5,ప్రభాతవార్త: నందిగామ మండలం చేగూరులో భారత రాష్ట్రసమితికి బిగ్ షాక్ తగిలింది. ఆదివారం నందిగామ ఎంపిపి ఎం ప్రియాంక, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో సుమారు 300 మందికిపైగా బిఆర్ఎస్, బిజెపిపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసుకున్నారు. భారీ సంఖ్యలో నాయకులు, మహిళలు, యువకులు చేరడంతో అభిమానుల్లో నూతనోత్సేజం కనిపించింది.

### కాంగ్రెస్ పార్టీకి ప్రజల బ్రహ్మరథం..

కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేయండి..గెలపించండి అధికారం ఇవ్వండి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి పత్రాప్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేగూరులో ఆయ న కాంగ్రెస్ శ్రేణులతో మాట్లాడారు. తెలంగాణరాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతుందని ఏ ఊరికి వెళ్లినా కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజల సొ మ్మును దోచుకుంటూ దాచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిగుర్తుకు ఓటేసి వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్య, మాజీ సర్పంచులు గురురాజరావు, కావలి కృష్ణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, ఎంపిటిసి కొమ్ము కృష్ణ, నాయకులు చెంది తిరుపతిరెడి, పి.రఘు, పసుల బుచ్చయ్య, కాట్న సురేందర్,ఎం శ్రీనివాస్‌గౌడ్, కొనదేవయ్య, దంగుశ్రీనివాస్ యాదవ్, కృష్ణముదిరాజ్, రాజశేఖర్, నరేష్, మల్లాపురం యాదయ్య, అంజం తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సిఎం కావడం ఖాయం

### కొడంగల్‌లో భారీ మోజార్టీతో రేవంత్‌రెడ్డిని గెలిపించాలి
### బలవంతంగా ఎన్ని కండువాలు వేసినా పట్నంకు ఓటమి తప్పదు
### రేవంత్‌రెడ్డి నామినేషన్‌కు భారీగా తరలిరావాలి
### మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,నవంబర్ 5ప్రభాతవార్త : తెలంగాణ ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,అన్ని అర్హతలు ఉన్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఆదివారం సాయంత్రం స్దానిక రేవంత్‌రెడ్డి నివాసంలో ఏఐసీసీ పరిశీలకులు సెల్వరాజ్,విజయ రాజ్, పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రేవంత్‌రెడ్డి గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీఎం కావడం ఖాయమని, వెనుబడిన కొడంగల్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధితో ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అభ్యర్దిత్వంపై నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.కొడంగల్‌లో ఎమ్మెల్యేపట్నం నరేందర్‌రెడ్డి అగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, చిన్ననందిగామ, బుర్జుఖాన్‌పల్లి గ్రామాల్లో తన మద్దతుదారులు, అనుచరులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి డబ్బులు పంచుతు దౌర్జన్యంగా, బలవంతంగా కాంగ్రెస్ నాయకుల మెడలో బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్నాడని ఘాటుగా విమర్శించారు.అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డబ్బులు విచ్చల విడిగా పంచుతుంటూ ఇటు పోలీసులు అటు ఎన్నికల కమీషన్ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు.ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ కండువాలు తీసి బీఆర్ఎస్ కండువాలు కప్పినంత మాత్రనా ఓట్లు వేయరని,కొడంగల్ ప్రజలు చాలా తెలివైన వారని ఎన్ని కండువాలు వేసినా ఆత్మసాక్షిగా రేవంత్‌రెడ్డిని గెలిపిస్తారని చెప్పారు.పట్నం నరేందర్‌రెడ్డిని కొడంగల్‌కు ఎవరు తెచ్చారు,ఎవరు గెలిపించారో ప్రజలకు బాగా తెలుసని తనపై ఇష్టానుసారంగా మాట్లాడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో ఆయనకు బుద్ది చెబుతారని అన్నారు.గత ఎన్నికల్లో ఒక్క అవకాశం అంటే సీటు త్యాగంతో మాటకు కట్టుబడి ఆయనను గెలిపించానని,ఈ సారి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కోరిక మేరకు తమ కుటుంబం సీటునుత్యాగం చేసిందన్నారు.కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డిని రికార్డుస్దాయి మోజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10 గంటలకు కొడంగల్ అసెంబ్లీ స్దానానికి రేవంత్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని,ఇందుకుగాను నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు,నాయకులు భారీసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, మాజీజడ్పీటీసీ భాస్కర్,యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాములు,దాము,రాము, ఆసీఫ్‌ఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

## బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



శంకర్‌పల్లిలో నూతన బిజెపి కార్యాలయాన్ని చేవెళ్ల బిజెపి అభ్యర్థి రత్నంతో కలిసి ప్రారంభించిన మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం శంకర్‌పల్లిలో నూతన బిజెపి కార్యాలయాన్ని ఆయన చేవెళ్ల బిజెపి అభ్యర్థి రత్నంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావడం చాలా అవసరమని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని అన్నారు. యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు అన్ని రంగాల్లోని వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వీరంతా బిజెపిని బలపర్చి విజయం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల మున్సిపల్ అధ్యక్షుడు రాములుగౌడ్, సురేష్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే సముచిత న్యాయం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త: ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు సముచిత న్యాయం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రలో, సాయంత్రం ఆదిభట్ల మున్సిపాలిటీ బోంగుళూరు గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. బోంగుళూరు గ్రామం నుంచి బిఆర్ఎస్, టిడిపి పార్టీల నుంచి మర్రి కృష్ణారెడ్డి, రామారావు, ప్రదీప్ రెడ్డి,పయిల్ల శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే తప్ప గడిచిన తొమ్మిది ఎండ్లల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప ఇప్పటివరకు పేదలకు ఏలాంటి ఇండ్లు మజూరు చేయలేదన్నారు.అదేవిదంగ కాంగ్రెస్ పార్టీ తీసుకవచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాలకు సముచిత న్యాయం అందుతుందన్నారు.కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు, జెడ్పిటిసి మహిపాల్, ఈసి శేఖర్ గౌడ్, గురునాథ్ రెడ్డి, కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయ్‌పాల్ రెడ్డి, మర్రి అర్చన రాంరెడ్డి, చిలుక మధుసూధన్ రెడ్డి తదితరులున్నారు.

## భారీగా నల్ల బెల్లం, పట్టిక పట్టివేత

ఇబ్రహీంపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న నాటు సారా తయ్యారికి వినియోగించే నల్ల బెల్ల, పట్టికను పట్టుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఆబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. నాటు సారా తయ్యారీకి వినియోగించే నల్లబెల్లం, పట్టికను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో ఆబ్కారి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మురకు ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్ వద్ద వాచ్ అవుట్ నిర్వహిస్తుండగా మేడిపల్లి గ్రామానికి చెందిన మేకల జంగారెడ్డి అనే వ్యక్తి పట్టుబడినట్లు తెలిపారు. అతని వద్ద నుండి వంద కిలోల నల్ల బెల్లం, పది కిలోల పట్టికను స్వాధీనం చేసుకొని తలించడానికి వినియోగించిన మహేంద్రా జీటోను సీజ్ చేసినట్లు తెలిపారు.ఆబ్కారి ఇన్‌స్పెక్టర్ ఆర్ సతీష్, సిబ్బంది ఉన్నారు.



ఆబ్కారి పోలీసులు పట్టుకున్న నల్ల బెల్లం, పట్టికను చూపిస్తున్న దృశ్యం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని బీంరెడ్డి,నాయకులు

## ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

### డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి

కుల్కచర్ల; నవంబర్ 05,ప్రభాతవార్త; ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని బీంరెడ్డి అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహకారం అందించేది కేవలం కాంగ్రెస్ పార్టి అని అన్నారు.5వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహలక్ష్మి పథకం,నిరుద్యోగ బృతి,భూయజమానులకే కాక కౌలు రై తులకు సహకారం అందించడం,ఏక కాలంలో రైతులకు రుణమాఫీ,డబుల్‌బెడ్ రూం ఇళ్లు వంటి పథకాలు పొందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. పరిగి నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టి హయాంలోనే జరిగిందని మరింత అభివృద్ధి సాదించాలంటే కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమోహన్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిం చాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు ఆంజనేయులు,బ్లాక్2 అద్యక్షుడు కర్రె భరత్‌కుమార్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్,మాజి ఎంపిపి అంజిలయ్య గౌడ్,శ్రీనివాస్,యువ నాయకుడు కుమ్మరి స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేయాలా...ఇతర పార్టీలకు మద్దతివ్వాలా

### సభ్యుల అంగీకారం మేరకు నిర్ణయం.. పిఎన్‌పిఎస్ అభ్యర్థి గనపురం రాఘవేందర్‌గౌడ్

కుల్కచర్ల; నవంబర్ 05,ప్రభాతవార్త స్వంతంగా పోటీలో నిలబడాలా ఇతర పార్టీలకు మద్దతివ్వాలా సబ్యుల అంగీకారం మేరకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని పిఎన్‌పిఎస్ అభ్యరి ఘనపురం రాఘవేందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల రవీంద్రభారతి పాఠశాల ఆవరణలో పిఎన్‌పిఎస్ ముఖ్య కార్య కర్తలు నిరుద్యోగ జేఏసీ సంఘం డిఎస్సీ అభ్యర్థుల సంఘం మరియు యువజన సంఘాలతో కలిపి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజ కవర్గ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో పరిగి ప్రాంత అభివృద్దికై ఇప్పటివరకు ఎన్నో పోరాటాలు,కార్యక్రమాలు చేసిందని ఆయన తెలిపారు.భవిష్యత్తులోనూ పరిగి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు.త్వరలో స్వతంత్ర లభ్యర్థిగా పోటీ చేయాలా ప్రజలకు వెన్నుధన్నుగా నిలిచే ఇతర పార్టీలకు మద్దతి వ్వాలా అనే విషయం మెజారిటి సభ్యుల అంగీకారం మేరకు రెండురోజుల్లో మరలా తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసి జిల్లా అద్యక్షుడు సుంద ర్‌గౌడ్,డిఎస్సీ అభ్యర్థుల సంఘం ఆంజనేయులు,యువజన సంఘాల అద్యక్షులు మల్లేష్ యాదవ్,భాస్కర్,పిఎన్‌పిఎస్ కుల్కచర్ల వాఖ అద్యక్షులు సౌర్ల హరికృష్ణ,భగత్,ముకుంద,గండీడ్ నాయకులు యాదగిరి,రాజు,రామకృష్ణ,దోమ నాయకులు నర్సిములు,రాజు,బుగ్గయ్య, నరేష్,రాములు,కృష్ణ,రవి,వెంకటయ్య,స్థానిక యువజన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్

## రేవంత్‌రెడ్డి నాయకత్వం నచ్చకనే పార్టీ వీడుతున్నాం

### -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్

కొత్తూర్, నవంబర్ 5, ప్రభాతవార్త : గత 30,40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న తమకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గుర్తింపు లేకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ మెంబర్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆదివారం ఆయన తన నివాసంలో అనుచరులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రవర్తిస్తున్న తీరు నచ్చక కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వెళ్తున్నాము తప్ప కాంగ్రెస్ పార్టీ గాని అధిష్టానంపై గాని తమకు ఎలాంటి దురుద్దేశం లేదని ఆయనతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తమ బాధను వ్యక్తపరిచారు. తాను గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ పటిష్ఠతకు కష్టపడినట్లు వివరించారు. కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించేందుకు వచ్చిన రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీలో కష్టపడే వాళ్లకంటే డబ్బులు ఉన్నవాళ్లకు ఎక్కువగా ప్రాధాన్యత ఉన్నట్లు ఆయన ఆరోపించారు. అయినప్పటికి పార్టీ కోసం కష్టపడుతూ షాద్‌నగర్ అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నిస్తే అక్కడ కూడా రేవంత్‌రెడ్డి తమకు అన్యాయం చేసినట్లు మండిపడ్డారు. గతంలో తాను కొత్తూర్‌లో సర్పంచ్‌గా గెలిచి గ్రామాన్ని మంచి గుర్తింపు వచ్చేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందున బీఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రజలకు సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతామని వివరించారు. కాంగ్రెస్ పార్టీపై తమకు ఎలాంటి కోపం లేనప్పటికి రేవంత్‌రెడ్డి నియంత పాలనను నిరసిస్తూ తనతో పాటు కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్లతో పాటు తన అనుచరులను తీసుకుని తాను కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరతున్నట్లు ప్రకటించారు. రేపటి నుండి తాము బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాదారం నర్సింలుగౌడ్, సోమ్లానాయక్, అనితాశ్రీనివాస్‌గౌడ్, మాధవిగోపాల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణగౌడ్, మె ప్రాజ్, నాయకులు యాదయ్య, రాజు, వీరమోని వెంకటేష్, వీరమోని శ్రీను, జనార్దన్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, యాసిన్, వంశీ, శ్రీశైలం, కిరణ్రెడ్డి, వంశీగౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపికి సోమసాని రమేశ్ రాజీనామా

ఘట్‌కేసర్, నవంబర్ 5, ప్రభాతవార్త: బిజెపి మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యులు సోమసాని రమేశ్ ఆదివారం పార్టీకి తన పదవికి రాజీనామా చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మాజీ వార్డుసభ్యులు సోమసాని రమేశ్ బిజెపి మున్సిపల్ ప్రధానకార్యదర్శిగా పార్టీ కోసం కృషి చేయడంతో జిల్లా కార్యవర్గసభ్యునిగా నియమించారు. కాగా ఆయన గత కొంతకాలంగా బిజెపి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. బిజెపి మేడ్చల్ ఎమ్మెల్యేని ఎంపిక చేయడంలో అధిష్టానం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ పార్టీ నుంచి తప్పుకున్నారు. ఈమేరకు తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ భవిష్యత్తును త్వరలో నిర్ణయిస్తామని ఇతర పార్టీలో చేరే ప్రతిపాదనపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 5, ప్రభాతవార్త : అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సత్యం థియేటర్ సమీపంలోని నూతన పార్టీ కార్యాలయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అనతరం అమీర్‌పేట, బల్కంపేట, గంగుభాయ్ బస్తీలకు చెందిన సుమారు 120మంది యువత మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీకి యువత చేరికతో తనకు కొండంత బలం వచ్చినట్లుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్, నాయకులు టిల్లు, కర్ణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సురేందర్‌సింగ్, కుమార్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గన్‌మెన్ ఫజల్ ఆత్మహత్య న్యాయ విచారణ జరిపించాలి

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి డిమాండ్**

సైఫాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎస్కార్ట్ గన్‌మెన్ ఫజల్ ఆత్మహత్యపైన న్యాయ విచారణ జరిపించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ సిఎంకెసిఆర్, హోం శాఖ మంత్రి మహమ్ముద్‌ఆలీని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కే ంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రికి సెక్యూరిటిగా పనిచేస్తున్న అధికారే ఆత్మహత్య చేసుకున్నారంటే రాష్ట్రంలో అరాచకపోలన నడుస్తున్నదన్న ఆలోచన కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి విచారణ చేయకుండా ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు నిర్ధారణకు రావడం సమంజసం కాదన్నారు. ఈ ఆత్మహత్య సంఘటనపై రాష్ట్ర ఐపిఎస్ అధికారితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫజల్ మృతి పట్ల కృష్ణస్వరూప్ ఆందోళన వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బీరం సతీష్‌కుమార్, షేక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషిచేసే పార్టీలకే మద్దతు

**ముదిరాజ్ చైతన్యవేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్**



హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త: ముదిరాజ్‌ల అభివృద్ధి సంక్షేవానికి పెద్దపీట వేసిన రాజకీయ పార్టీలకే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్‌ల మెనిఫెస్టో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌కులానికి రానున్న ఎన్నికల్లో రాజకీయపార్టీలు పెద్దపీట వేయాలన్నారు. టికెట్లు దక్కిన ముదిరాజ్ అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయపార్టీలు ముదిరాజ్ కులం మద్యవైరం పెట్టి కులాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే ముదిరాజ్ కులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి లేనిచోట బిసికులానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కురుమూర్తి, బ్రహ్మేంద్ర ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్, మహిళా నాయకురాలు ప్రేమలత ముదిరాజ్, సెక్రటరీ నర్సింహ్మ ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధిపై బిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా : బండి రమేష్



ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 5, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందిందని చెబుతున బిఆర్ఎస్ నేతలు అభివృద్ధిపై చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సవాల్ విసిరారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఆదివారం మూసాపేట్ డివిజన్‌లో మారుతీనగర్, పటేల్ నగర్, యాదవ బస్తీ, ఎస్సీ, ఎస్టీ బస్తీలలో కాంగ్రెష్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా డివిజన్ సమస్యలపై ప్రజలు చెప్పుతున్న నిజాలను మీడియా ద్వారా మీకు తెలియజేస్తునా న్ని బండి రమేష్ తెలిపారు. తెలంగాణ వచ్చిన తరువాత పది సంవత్సరాల నుండి మీరు బంగారు తెలంగాణ అని బూటకం వ్యాఖ్యాలను ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని, బస్తీ దవఖాన అని చెప్పి ప్రజల మానసికంగా ఆరోగ్యంపై చెలగాటం ఆడుతున్నారని అన్నారు. మందులు ఉండువు, డాక్టర్ ఉందరు పేరుకు మాత్రం బోర్డు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సత్యంశ్రీరంగం, కాంటెస్ట్ కార్పోరేటర్ గోపిశెట్టి రఘు, సతీస్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, జోజమ్మ, సచిన్, మొజద్ జుబెర్, నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యానికి కోటిదివ్వెల కాంతినిస్తాం : యువ రచయిత్రులు

నాంపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త : తెలుగు సాహిత్య విలువలను కాపాడుతూ మన సాహిత్య వారసత్వాన్ని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయించుకుంటూ కొంగ్రొత్తరీతిలో రచనలుచేస్తూ తెలుగు సాహిత్యాన్ని కోటిదివ్వెల దీపకాంతులీనునట్లు కొత్తపుంతలు తొక్కిస్తామని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తులోని దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరుగుతున్న యువరచయిత్రుల రెండురోజుల సమ్మేళనం ముగింపురోజు యువరచయిత్రులు భరోసానిచ్చారు. ఈ సదర్భంగా పెద్దింటి అశోక్‌కుమార్, మెర్సీ మార్గరెట్‌లు రచయిత్రులకు కథ, కవితా రచనలల్లో మెళకువలను సవివరంగా బోధించి రచయితలు మంచిగా సాధనచేసి ఉజ్వల భవిషత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. సమాపనోత్సవంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాం చేస్తూ సాహిత్య వికాసమే ప్రధాన ఆశయంగా కొనసాగుతున్న పరిషత్తు అన్ని భావాలకు వేదికగా నిలుస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య కవయిత్రులు, రచయిత్రుల కోసం మలివిడత అధ్యయన శిబిరం నిర్వహించి తెలంగాణ సగర్వంగా చెప్పుకోగలిగిన సాహితీమూర్తులను తయారు చేసేందుకు శాయసక్తులా కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు డా. పద్మావతి, బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్ తదితరులు ప్రసంగించారు.

## ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాము : నర్సిహ్మ



నార్సింగి మున్సిపల్‌లోని కోకాపేట్‌లో ప్రకాశ్‌గౌడ్ గెలుపు కోసం ప్రచారం చేస్తున్న ఆ పార్టీ సీనియర్ నాయకులు

నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త : హాట్రిక్ ఎమ్మెల్యే, పిలిస్తే పలికే నాయకుడు ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని, ప్రజలంతా కారు గుర్తుకే ఓట్లేయాలని బిఆర్ఎస్ నాయకులు నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌లో జోరుగా ప్రచారం నిర్వహించారు. గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, కోకాపేట్ కౌన్సిలర్ శివారెడ్డిలు ఆదివారం కోకాపేట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికి చేరాయని, తాము ఏ ఇంటికెళ్లినా ఆసరా పించన్లు, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయ నిధి, రైతు భీమా మాకు అందుతున్నాయని, ఇవి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకే ఓట్లు వేస్తామని చెబుతున్నారన్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ట్యాంకు పోచమ్మబస్తీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

## ఎల్‌బి నగర్ నుంచి సినీనటి నాగమణి పోటి

సైఫాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:ప్రముఖ సినీనటి, సంఘ సేవకురాలు నాగమణి జై మహాభారత్ పార్టీ తరపున ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటి చేస్తారని పార్టీ జాతీయ అధ్యక్షుడు భగవాన్ శ్రీ అనంతవిష్ణు (ప్రభు) తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ఇంతవరకు మహిళలకు ఇవ్వని అవకాశం తమ పార్టీ కల్పిస్తున్నదని, తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాల్లో మహిళలనే నియమి స్తున్నామని, ఇప్పటికే 35 మంది మహిళలకు పేర్లను ప్రకటించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరికైనా అసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాగమణి మాట్లాడు తూ జై మహాభారత్ పార్టీ సిద్ధాంతాలు, అశయాలకు అకర్షితులై తాను పార్టీలో చేరడం జరిగిందన్నారు. తాను ఎల్‌బి నగర్‌లో విజయం సాధిస్తే పేదల సంక్షేమానికి పాటు పడతానని, ఉచితంగా విద్య, వైద్యం అందిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో డా.సుల్తానాఖాన్, అబ్దుల్ ఖాదర్‌ఆలీ పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం

అల్వాల్, నవంబరు 5 ప్రభాతవార్త: అల్వాల్‌లో అరుంధతి ఆసుపత్రి ఆద్వర్యంలో మెగా వైద్య శిభిరం ఆదివారం జరిగింది. హెచ్‌ఎంటి కాలనీకి చెందిన బతుకమ్మ పార్కులో ఏర్పాటు చేసిన శిభిరంలో పెద్ద సంఖ్యలో రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా ముందులు ఇవ్వడంతో పాటుగా ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరుంధతి ఆసుపత్రిలో చికిత్స చేయడానికి నిర్ణయించడం జరిగింది. ఐదు వందలు మందికి పైగా వైద్య పరీక్షలు జరిగాయి. మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సంవత్సరాలు కాలంగా తన తల్లి పేరిట ఆరుంధతి ఆసుపత్రి ఏర్పాటు చేసి ఉచితంగా సేవలు అందిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు ప్రజలు ఆసుపత్రి వద్ద ఆరోగ్యపరమైన అన్ని సమస్యలు తీర్చుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అల్వాల్‌లో వైద్య శిభిరాన్ని ఆసుపత్రి వర్గాలు ఏర్పాటు చేశాయి.

## భర్తను గెలిపించండి

**బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి సతీమణి మమత**

అల్వాల్, నవంబరు 5 ప్రభాతవార్త: మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత ఎన్నికలు ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూనే తన భర్తకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటర్లను కోరుతున్నారు. ఆదివారం అల్వాల్ హిల్స్ కాలనీలో మహిళలుతో పాటు ఆమె ప్రచారం నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు. సీఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలులో అభివృద్ధి చెందిందని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని మమత విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్‌ను గెలిపిస్తే కంటోన్మెంట్‌ను మరింత అభివృద్ధిపరుస్తా : లాస్య



కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి లాస్య, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. అదివారం కంటోన్మెంట్ 1వ వార్డులోని బోయిన్‌పల్లి, జయనగర్, పెద్దతోకట్ట,కడక్‌పుర, నేతాజీ నగర్ ప్రాంతాల్లో పర్యటించి కారు గుర్తుకు ఓటువేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రామక్రిష్ణ, నరి ంహ్మా, ప్రభుగుప్త, పద్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి చేరికలు



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, నవంబర్ 5, ప్రభాతవార్త : జబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఆఫీస్‌లో ఐజాజ్, ఫహీంభాయ్ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్‌కు చెందిన యువకులు ఆదివారం మాగంటి గోపినాథ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సిద్దార్థ్ కాలేజ్‌లో ఫీజు కన్సెరేషన్‌లో చూపిన చొరవనే యూత్‌కి మాగంటి గోపినాథ్ రోల్ మోడల్‌గా ఆకర్షిస్తున్నారని తెలిపారు. సుమారు 80మంది సభ్యులు బిఆర్ఎస్‌లో చేరగా వారికి గోపినాథ్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. మోజాజ్ సోహల్ బామ్ మొహమ్మద్ అశ్వక్, మొహమ్మద్ ఇమ్తియాజ్, ఇమ్రాన్, తేజ, నదీమ్ వారి మిత్ర బృందం పార్టీలో చేరారు.

## అన్ని జనరల్ స్థానాల్లో సేవాలాల్ సేన పోటి

సైఫాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జనరల్ స్థానాల్లో సేవాలాల్ సేన అభ్యర్థులు పోటి చేస్తారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబోత్‌నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రఘురాంరాథోడ్ చెప్పారు. ఇప్పటికే 21 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేశామని, మిగతా వారి పేర్లను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళు గడిచినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాజకీయ పార్టీలు గిరిజన, ఆదివాసీలను పట్టించుకోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన వ్యకం చేశారు. తమ అభ్యర్థులకు ఎన్నికల్లో గెలిచే సత్తా లేకపోయినా ఓడించే సత్తా ఉందని, ప్రతి నియోజకవర్గంలో 20 వేల నుంచి 60 వేల వరకు ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాజ్యాధికార సాధన కోసం కృషి చేస్తామని, అందుకోసమే జనరల్ స్థానాల్లో పోటిచేస్తున్నామని ప్రకటించారు. మా ఓటు మేమే వేసుకుంటాం అనే నినాదంతో పనిచేస్తామన్నారు.

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం : ఆదం సంతోష్



బీఫాం తీసుకుంటున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్

అడ్డగుట్ట, నవంబర్ 5 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. అదివారం కాంగ్రెస్ ఏఐసిసి కార్యదర్శిలు రోహిన్ చౌదరి, విశ్వనాధన్, తమిళనాడు ఎమ్మెల్యే రూబిన్ మనోహర్‌ల చేతుల మీదుగా ఆదం సంతోషక్‌కు బీఫాంను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ అధిష్టానం తనకు అప్పగించిన బీఫాంతో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు కానుకగా బహుకరిస్తామన్నారు.

## కథల చందమామ మాచిరాజు

**ఆచార్య ఎల్లూరి శివారెడ్డి**

రవీంద్రభారతి, నవంబరు 5 ప్రభాతవార్త : పిల్లల మాసపత్రిక చందమామలో దయ్యాల కథల సృష్టికర్తగా ప్రఖ్యాతులై బాలల కోసం సరళమైన భాషలో చదివించే విధంగా వందలాది కథలు మాచిరాజు కామేశ్వరరావు నిజంగా కథల చందమామ అన్న తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, త్వరలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి బాలసాహిత్య పురస్కారాన్ని అందుకోనున్న మాచిరాజుకు కథల చందమామ బిరుదు ప్రదానంచేసి ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో బాలసాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. దాసరి వెంకటరమణ సభాధ్యక్షతన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ముఖ్యఅతిథి శివారెడ్డి గౌరవ అతిథులు చొక్కాపు వెంకటరమణ, ఎన్.వి.చారి, పైడిమర్రి రామకృష్ణ తదితరులతో కలిసి ప్రముఖ బాలసాహితీవేత్త మాచిరాజు కామేశ్వరరావు రచించిన దేశసేవ పిల్లల కథల పుస్తకాన్ని ఆవిష్కరించి మాచిరాజు దంపతులను సన్మానించారు. సభకుముందు బాలకళాకారులు ప్రదర్శించిన నృత్యభారతి ఆహుతులను అలరించి ఆహ్లాదపరిచింది.

## బిఆర్ఎస్‌ను ఓడించే సత్తా బిజెపికి లేదు: మిత్ర కృష్ణ

మెహిదీపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీని ఓడించే సత్తా బిజెపికి లేదని కార్వాన్ సెగ్మెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. బిజెపికి నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేకపోవడంతోనే జనసేన పార్టీతో పొత్తులు పెట్టుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కార్వాన్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఎస్‌డిప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో మిత్ర కృష్ణ పాల్గొని మాట్లాడారు. గతంలో కార్వాన్ నియోజకవర్గానికి బిజెపి చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే నియోజకవర్గానికి అత్యధికంగా నిధులను విడుదల చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్వాన్, జియాగూడ డివిజన్‌లకు చెందిన 100 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి మిత్ర కృష్ణ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని విడుదల చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావూరి వెంకటేష్, కె.శేఖర్‌రెడ్డి. తూముకుంట అరుణ్‌కుమార్, మిత్ర అభిషేక్, యాద శ్రీనివాస్‌గుప్తా, పట్లూరి రఘు, భిక్షపతి, సి.బాబు, చిరురాజు, నర్మద, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి



దివ్యాంగుడికి వీల్‌ఛైర్ అందజేస్తున్న మనిగండ్ల కిష్టయ్య

సైఫాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త: దివ్యాంగులను అదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉందని ప్రముఖ సామాజికవేత్త మనిగండ్ల కిష్టయ్య చెప్పారు. దివ్యాంగులకు, పేద ప్రజలకు సేవలు అందించే భాగ్యం అందరికి లభించిదని, సేవలు ద్వారానే తృప్తి లభిస్తుందన్నారు. శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ జగ్గంగూడ గ్రామానికి చెందిన రాయి ఈరాములు అనే దివ్యాంగుడికి ఉచింగా వీల్‌ఛైర్‌ను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జి.విద్యావతి జ్ఞాపకార్థం వీల్‌ఛైర్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, న్యాయవాది మంద మురళి తదితరులు పాల్గొనా న్నరు.

## అంబర్‌పేటలో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు

**ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం: రోహిన్‌రెడ్డి**



నల్లకుంటలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త : ఎవరు, ఎదురొచ్చినా అంబర్‌పేటలో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఆదివారం నల్లకుంట డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎ.జ్యోతి యాదగిరిగౌడ్, పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్‌ల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నర్సింహాబస్తీ, టిఆర్‌టి క్వార్టర్స్, నల్లకుంట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఓటర్లను అప్యాయంగా పలకరిస్తూ ప్రచారం కొనసాగించారు. అనంతరం సాయంత్రం గోల్నాక డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నెహ్రునగర్, హడ్డీ కార్ఖానా, సిఐబి క్వార్టర్స్, శాస్త్రినగర్, సుందర్‌నగర్, శ్యామ్‌నగర్, నింబోలిఅడ్డ, టక్కిజైలు, ఎంసిహెచ్ క్వార్టర్స్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధికార పార్టీపైన, స్థానిక ఎమ్మెల్యేపైన కోపంగా ఉన్నారని, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళిత బంద్, బిసి బంద్, రేషన్‌కార్డులు, పనిచేయని ఆరోగ్యశ్రీ, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు బిఆర్ఎస్‌పై ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతె రోహిత్, గోవర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పి.నారాయణస్వామి, లక్‌పతి యాదగిరిగౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, రమేష్ బాబు, శ్రీధర్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నేత్ర ఆర్ట్ కాంక్లేవ్



జ్ఞాపికను అందజేస్తున్న సీఓఓ యశస్వీ

నాచారం, నవంబర్ 5 ప్రభాతవార్త: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర...ఆర్ట్ కాంక్లేవ్‌కు విశేషస్పందన వచ్చింది. పెద్ద ఎత్తున విధ్యార్థులు ఈ పోటీల్లో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభావాటవాలను వెలికి తీసే ఇంటర్ స్కూల్ కాంపీటేషన్‌ను ఘనంగా నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విధ్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. డూడ్లింగ్, ఇకెబానా, గిఫ్ట్ ర్యాపింగ్, ఫేస్ పెయింటింగ్, మ్యాక్రేమ్,గ్రాఫిటీ మొదలైన వాటిపై పోటీలను నిర్వహించారు. రెండో రోజు నేత్ర ఆర్ట్ ఎగ్జిబీషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ప్రముఖ సీనియర్ ఆర్ట్ టీచర్, జాతీయ అంతర్జాతీయ అవార్డు గ్రహిత రాజేష్ కుమార్ వ్యవహరించారు. వందే భారత్ భీష్మ విశిష్ట పురస్కార గ్రహిత రమణారెడ్డి, ప్రిన్సిపాల్ హేమ మాడభూషి, వైస్ ప్రిన్సిపల్ మీనులు ప్రతిభ,స్కూల్ టీచర్లు వాసుదేవ్ రావు, సతీష్, క్రాఫ్ట్ టీచర్ నమ్రత, పీఈటీ టీచర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం



రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబరు 5 ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. లక్ష్మీగూడ, ఆర్‌జికె వంబే కాలనీకి చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు, గుమ్మడి కుమార్,లక్ష్మీ ఆధ్వర్యంలో బాబుల్‌రెడ్డి నగర్ కార్యకర్తలు, వెంకటేష్ ఆధ్వర్యం లో పద్మశాలి పురం కార్యకర్తలు, వజ్రమ్మ,వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపికి చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందని తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్,యూత్ అధ్యక్షులు రఘు యాదవ్,గుమ్మడి కుమార్,సరికొండ వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## మహాత్మ నగర్ దర్గా ప్రార్థనలో పాల్గొన్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,నవంబర్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 6వ వార్డు మహాత్మ నగర్‌లోని దర్గాలో ముస్లిం మైనార్టీలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, ముస్లిం మైనార్టీ నేతలు షకీబ్, హసీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మురళీకృష్ణ రాజీనామా

ధర్నాచౌక్, నవంబర్ 5, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కే.మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన చేస్తూ గత 32 సంవత్సరాలుగా ప్రజాసేవలో అంబర్‌పేట నియోజకవర్గంలో అనేక సమస్యల పరిష్కారానికై ప్రజల పక్షాన పోరాడుతూ, తెలుగుదేశం పార్టీలో బర్కత్‌పురా డివిజనన అధ్యక్షునిగా, గ్రేటర్ హైదరాబాద్ బీసీ సెల్ అధ్యక్షునిగా, అంబర్‌పేట నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్తగా విధులు నిర్వహించిన తాను తెలంగాణ రాష్ట్ర సాధనలో సైతం కీలకంగా పని చేశానని వివరించారు. 2014 నుండి కేసీఆర్ నాయకత్వంలో పార్టీలో చేరి, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందనే ఆశతో పనిచేస్తూ ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీలో న్యాయం జరగటం లేదని, దీని కారణంగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, ఈనెల 7న రేవంత్‌రెడ్డి, వి.హనుమంతరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని వెల్లడించారు.

## ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్**



ఎన్నికల ప్రచారంలో అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, నవంబర్ 5, ప్రభాతవార్త: ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయటం ఖాయమని ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన కవాడిగూడ డివిజన్‌లోని భీమా మైదాన్, గుడాల్ బస్తీ, ఎల్ఐసీ కాలనీ, అంబేద్కర్‌నగర్, డీబీఆర్ మిల్స్, ఎలుకల బస్తీ, రోటరీ కాలనీ, ఎంసీవాచ్ కాలనీలలో ఆయన ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని, ప్రచారంలో ఎక్కడకు వెళ్లినా ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు భాస్కర్, వి.డి.కృష్ణ, రమేష్, లక్ష్మణ్, కవిత, శ్రీను, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరిన బన్సీలాల్‌పేట్ యువకులను అభినందిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



మాలసోమారంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## అరవై యేండ్ల నుండి అభివృద్ధి మరిచిన కాంగ్రెస్‌కు బుద్ది చెప్పండి

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**బంట్వారం, నవెంబర్ 05, ప్రభాతవార్త:** అరవై యేండ్ల నుండి అభివృద్ధి మరిచిన కాంగ్రెస్‌కు బుద్ది చెప్పండని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండల పరిదిలోని సుల్తాన్‌పూర్, నూరుల్లపూర్, యాచారం, మాలపోమారం గ్రామంలో ప్రచారంనిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కనీస సోయిలేని గత పాలకులు మండలంలో రోడ్లు, తాగు నీరు అందించలేకపోయారన్నారు. కేసీఆర్ సీఎం లయ్యాక ప్రతి ఇంటికి తాగు నీరు అందిస్తున్నారని చెప్పుకోచ్చారు. ఇదే కాక రైతులకు ఉచిత కరెంటు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితరుల సంక్షేమ పథకాల ు ప్రవేశపెట్టి దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రైతు బంధు నిధులను ఇచ్చేందుకు కేసిఆర్ ప్రయత్నిస్తే, కాంగ్రెస్ వారు వాటిని అడ్డుకుని, అన్నిటిని బందు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని దుయ్యబట్టారు. ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే తమ మేనిఫెస్టోలోని ఆసరా లబ్ధిదారులకు రూ 6 వేలు పింఛన్, సన్న బియ్యం రేషన్, రైతలకు అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రైతుబంధు రూ. 16,వేలు ఎకరాకు చొప్పున అందిస్తామన్నారు. అన్ని సంక్షేమ పథకాలు అందాలన్న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గంచెరువు మల్లేశం, పిఎసి ఎస్ చైర్మన్ రామచంద్రరెడ్డి, ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింలు బీఆర్ఎస్ మండల ఇతర నాయకులు సర్పంచులు, నాయకులు స్ఫూర్తి, చందు సింగ్, బల్వంత్‌రెడ్డి, నాగరాజ్, మహిపాల్‌రెడ్డి, రాచిరెడ్డి, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్లే

**టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్**



మారెపల్లితాండాలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన కార్యకర్తలు

**పెద్దేముల్, నవంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్లేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం మారెపల్లితాండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు యం.వెంకటేష్, వి.పవన్, యం.మోహన్‌లాల్, గోపాల్, ధారాసింగ్,భీంసింగ్, తులసీరాం, రూప్‌సింగ్, విజయ్ తదితరులు టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి,సీనియర్ నాయకులు మధుసుధన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటి పథకాలను చూసే వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. కేసిఆర్ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ స్వంత గూటికి చేరుకున్న వారు మాట్లాడుతూ బుయ్యని మనోహర్‌రెడ్డి గెలుపుకు తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామని అన్నారు.

## ఆనంద్ అన్న గెలుపులో నేను ముందుటా

**నాగసాన్‌పల్లి మాజీ సర్పంచు మల్లారెడ్డి**



బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**కోట్‌పల్లి, నవంబరు 5, ప్రభాతవార్త:** వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వెంటా నేను ముందుటా అని కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి మాజీ సర్పంచు మల్లారెడ్డి అన్నారు. ఆదివారం నాడు అయన మాట్లాడారు. కొంత మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీ వీడుతున్నరని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ వీడే పరిస్థితి లేదని బీఆర్ఎస్ పార్టీలోనే కోనసాగుతానని ఎన్నికల్లో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ భారీ మోజార్టీతో గెలిపోందడం ఖాయమన్నారు. గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీకి కీలక పాత్ర పోషిస్తానన్నారు. రాజకీ యపరంగా నన్ను డామేజ్ చేయడానికి ప్రసాద్‌కుమార్ నా ఇంటికి వచ్చి నన్ను బ్లేమ్ చేయడం మంచి పద్దతి కాదన్నారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురువేయడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రెండు గ్రామాల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**బషీరాబాద్, నవంబర్ 05, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. దీనిలో భాగంగా నీళ్ళపల్లి, జలాల్‌పూర్ గ్రామాల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల యువకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి యువకులను పార్టీలో స్వాగతించి కండువాలు వేసారు. యువకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో అసంతృప్తి చెంది కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొనారు. తాండూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీకి బలమైన నాయకుడు లేకపోవడంతో బిజెపి మరియు బిఆర్ఎస్ నుండి నాగేష్, లింగం, కృష్ణ, అశోక్, నవీన్, రాంప్రసాద్, నరేష్, రామకృష్ణ, జగదీష్, టి అశోక్, సతీష్, తదితరులు కాంగ్రెస్‌లో చేరినట్లు బిసి సెల్ అధ్యక్షుడు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 5, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంతంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తెలిపారు. మరో సారి అవకాశం కల్పిస్తే అందరి సంక్షేమానికి కృషి చేసే బాధ్యత నాదే అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో సెంట్రింగ్ కార్మికులతో ప్రజా దీవెన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్టంలో ఎక్కడా లేని విధంగా తాండూరు ప్రాంతంలో రూ.1680కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని వివరించారు. మరో సారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. సెంట్రింగ్ కార్మికులు తనకు అండగా



రోహిత్‌రెడ్డిని సన్మానించిన స్వర్ణకారులు

నిలిస్తే వారి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

**స్వర్ణకారుల మద్దతు రోహిత్‌రెడ్డికే..**

తాండూరులో స్వర్ణకారుల మద్దతు రోహిత్‌రెడ్డికే ఇస్తున్నట్లు స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం తాండూరు పట్టణంలోని గాంధీచౌక్‌లో స్వర్ణకారుల వీధిలో సమవేశం ఏర్పాటు చేసి రోహిత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. రోహిత్‌రెడ్డి విజయానికి తోడుగా మేముంటామని స్వర్ణకారుల సంఘం తీర్మానించారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు ప్రాంతానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. తమ సంపూర్ణ మద్దతు రోహిత్‌రెడ్డికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ, సంఘం నాయకులు వినోద్ చారి, శ్రీనివాస్‌చారీ, బాలకృష్ణ, పర్మేష్‌చారీ, సురేందర్‌చారీ, డాక్టర్ జయప్రసాద్, చెంగోల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



పూడూరు మండలం కద్మూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి తదితరులు

## ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

**ఇంటింటి ప్రచారంలో అర్చనారెడ్డి**

**పూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంకోసం అహర్నిషలు కృషిచేసే తన సోదరుడు పరిగి బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డిని తిరిగి ఆశీర్వదించాలని అతని సోదరి అర్చనారెడ్డి అభ్యర్థించారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, మిషన్‌భగీరథ తదితర ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చూశామని వివరించారు. ఎమ్మెల్యేగా పనిచేసిన తన సోదరుడి పనితీరు బాగుండడంవల్లనే మళ్లీ బిఆర్ఎస్‌పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేసిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపించుకొని మిగిలిపోయిన అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసి మేఘమాలగుప్తా, మండల పరిషత్తు మాజీ వైస్ ప్రెసిడెంట్ మాణిక్యంగౌడ్, ఎంపిటిసి యాదమ్మ, మండలపార్టీ నాయకులు అమీర్‌అలీ, సయ్యద్‌గౌస్, పోచయ్య, సురేష్, షయబాస్, పలువురు యువజన, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధి రేవంత్‌రెడ్డితోనే సాధ్యం

**ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

**కొడంగల్, నవంబర్ 5 ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మాపూర్, ఇందనూర్ తదితర గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా ధర్మాపూర్, ఇందనూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు గోడల రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**మల్‌రెడ్డి రంగారెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 5 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి చూస్తే కారు పార్టీని ఇంటికి పంపించేలా కంకణం కట్టుకొని నాయ కులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గత మూడు పర్యాయాలుగా ఇబ్రహీంపట్నం అసమర్ధ ఎమ్మెల్యే ఆగడాలు, అరాచకాలు, భూకబ్జాలు, మోసాలు, అవినీతి భరించలేక నిత్యం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమం టూ మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని తారమతిపేట, అబ్దుల్లాపూర్‌మెట్, బండరావిరాల, చిన్నరావిరాల, లష్కర్‌గూడ, తుర్కయంజాల్, మునగనూరు, ఇబ్రహీంపట్నంటౌన్, చెన్నారెడ్డిగూడ, మంతన్‌గౌరెల్లి, కురుమిద్ద, లింగంపల్లి, దండు మైలారం, రాందాస్‌పల్లి, చింతుల్ల, కేసీ తండా తదితర గ్రామాల బిఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22, 23వ వార్డుల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మాజీ ఎంపిటిసి మూడవత్ మోహన్ కాలనీ అధ్యక్షులు సభావట్ దేశనాయక్, డాక్టర్ రాగ్యనాయక్, రాజునాయక్, మంగళనాయక్, మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. అనంతరం లక్ష్మీనగర్ కాలనీలో సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు నిర్వహించి వివిధ కాలనీలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్బంగా రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాల్లోకి రావడం ఖాయమని, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అవినీతి అంతం చేయడానికి సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, దస్రు నాయక్, లచ్చు నాయక్, బోరో నాయక్, శ్రీరాములు నాయక్, రమ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన బీసీ సంఘం నేతలు

## కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన బీసీ సంఘం నేతలు

**తాండూరు, నవంబరు 5, ప్రభాతవార్త :** ముదిరాజ్ మహాసభజాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను తాండూరు బీసీ సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అద్వర్యంలో తాండూరు ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి ఆదివారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిశారు. శాలువాతో సన్మానించి.. పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్బంగా తాండూరులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారానికి రావాలని రాజ్‌కుమార్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన తాండూరుకు ఎన్నికల ప్రచారానికి వస్తున్నట్లు హామి ఇచ్చారని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, ముదిరాజ్ సంఘం నాయకులు టైలర్ రమేష్, రాము ముదిరాజ్, అంతారం సంతోష్, దుబాయ్ వెంకట్, రమేష్, రాజు, హారీ, నవీన్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి



ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 05,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు హాఫీజ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి తిరిగి గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన పనులను వివరించారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాములు, జబ్బార్, వెంకటేష్, వెంకటస్వామి, మోత్యనాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ తరలిన బీఆర్ఎస్ నాయకులు



షాద్‌నగర్ తరలి వెల్తున్న బీఆర్ఎస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆదివారం బీఆర్ఎస్ నాయకులు షాద్‌నగర్ పట్టణానికి తరలి వెల్లారు. పట్టణానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు తరలి వెల్లినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు హాఫీజ్ తెలిపారు. అలాగె మండలం నుంచి ఆయా పార్టీల నాయకులు కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెల్లారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ముష్టిపల్లి, గాలిగూడ, తుమ్మలపల్లి, ఎల్కగూడ, పెదనద ఎల్లిచర్ల, జాకారం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాల వల్లన అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాలుక బీసి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి రజిత వెంకటయ్య, సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్, నాయకులు శేఖర్, వేణుగోపాల్, సురేందర్, అంజనేయులు, బాలయ్య, బుచ్చ య్య, ఎల్లేశ్వర్, గిరిధర్, రాములు, నందు, అసమ్, రామ్‌రెడ్డి, సలీమ్, మల్లేష్, దస్తగిరి, తాజుద్దిన్, చాకలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీతిరుమలనాథ స్వామివారి కార్యక్రమాలు

**పూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త ;** పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమలనాథస్వామి ఉత్సవ (జాతర) కార్యక్రమాల్లో భాగంగా నాల్గవరోజు ఆదివారం శ్రీతిరుమలనాథ స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారి అద్వర్యంలో జరిగిన శ్రీ స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌గుప్తా, మాజీ సర్పంచ్ విజయనిర్మల గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసి మేఘమాల, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, గోవర్ధన్‌రెడ్డి, ముక్కంటి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో జరిగిన బతుకమ్మ కార్యమాల్లో పాల్గొన్నారు. తిరుమలపాథస్వామి దేవాలయంలో జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి తదితర జిల్లానుండి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.



తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో చేరిన బిజెపి బూత్ ఇంచార్జీ వినయ్‌గౌడ్,

## బిజెపి పార్టీని వీడి .. బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**కోట్‌పల్లి, నవంబరు 05, ప్రభాతవార్త;** తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి బూత్ ఇంచార్జీ వినయ్‌గౌడ్ వారి అనుచరులు పది మందితో బిజెపి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఇందులో అఖిల్‌గౌడ్, సన్నీ, శివకుమార్, సాయికుమార్, తదితరులు చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. రోహిత్‌రెడ్డి చేసే అభివృద్దిని చూసి జరగబోయే ఎన్నికల్లో వారిని గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికలో తాండూర్‌లో పైలట్ రోహిత్‌రెడ్డి గెలవడం ఖాయమని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అనంద్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జీ రవిగౌడ్, ఉపాధ్యక్షులు మోసిన్, మంగళి నాగేష్, కావలి అనంతయ్య, గడ్డం అనిల్ పాల్గొన్నారు,

## కాంగ్రెస్‌లో చేరిన చిన్నతుండ్ల(తులేకుర్ధు)గ్రామస్తులు



పార్టీలో చేరుతున్న తులేకుర్ధు నాయకులు, కార్యకర్తలు

**యాచారం, నవంబర్5, ప్రభాతవార్త** మార్పు కోరుతు మండల పరిదిలోని చిన్నతుండ్ల(తులేకుర్ధు) ధర్మన్నగుడ వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టిల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున్న అదివారం మల్‌రెడ్డి రంగారెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. చేరిన వారిలో నాయిని గోపాల్, నాయిని అశోక్, నాయిని శ్రీకాంత్, నాయిని నాగరాజు, ఇజాప కృష్ణ, మస్కు బాబు, మస్కు దాసు, మస్కు మురళితో పాటు సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు పార్టిలో చేరినట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోనింటి బారతమ్మఈశ్వర్, కాంగ్రెస్ పార్టి మండల కార్యదర్శి రావుల మహేందర్, సీనియర్ నాయకులు అంబోజి లక్ష్మయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మస్కు కుమార్, ఉపాధ్యక్షులు కంకర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాల్ నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



బీఆర్ఎస్ పార్టిలో చేరిన మాల్ వార్డు సభ్యులు గ్రామస్తులు

**యాచారం, నవంబర్5, ప్రభాతవార్త** మండల పరిదిలోని మాల్ గ్రామ పంచాయితి వార్డు సభ్యులు ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి అద్వర్యంలో భారి సంఖ్యలో బీఆర్ఎస్ పార్టిలో అదివారం చేరారు. జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టి అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ బాష అద్వర్యంలో పార్టి సమన్వయంతో పనిచేస్తు అసెంబ్లి ఎన్నికలలో యాచారం మండలం నుండి భారి మేజార్టికి కృషిచేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల కార్యకర్తలలో సమన్వయంతో సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలని వారికి సుచనలుచేస్తు కార్యక్రమాలు చేపడుతు న్నారు. ప్రణాళిక ప్రకారం పనిచేస్తు గెలుపే లక్ష్యంగా సామాన్య కార్యకర్తను సైతం పలకరిస్తు గతంలో అందించిన సేవలను గుర్తు చేస్తు అభివృద్ది కాంక్షించేవారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు.

## టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్నివిధాల నష్టపోయింది

**చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి బీమ్ భరత్**



పెద్ద మంగళారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న పామెన భీమ్ భరత్

**మొయినాబాద్, నవంబర్ 5 ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో ఎంతో నష్టపోయిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం, మొయి నాబాద్, అమీర్‌గూడెం, కనకమామిడి, వెంకటాపురం, సజ్జన్నపల్లి, కంచమన్‌గూడ, చాకలిగూడెం గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మ బలిదానాలపై కుర్చి వేసుకుని కూర్చున్న కెసిఆర్‌ను గద్దె దించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాళేశ్వరం పేరుతో తెలంగాణ ప్రజలను నిండా అప్పుల కుప్పలు ముంచారని ఆయన విమర్శించారు. ప్రతి పేదవా డికి న్యాయం జరగాలన్నా, ప్రజలందరికి సమన్యాయం జరగాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. విద్యార్థులు, యువత ఎంతో నష్టపోయారని, నిరుద్యోగ యువత తమ ఆశలను బిఆర్ఎస్ ప్రభుత్వం వమ్ము చేసిందని ఆవేదన చెందుతున్నారని అన్నారు. వీరందరికి న్యాయం జరగాలంటే హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకుడు షాబాద్ దర్శన్, మండల కాంగ్రెస్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, టి ఎస్‌సి చైర్మన్ మందాడి చంద్రా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరుదుల మహేందర్‌రెడ్డి, గడ్డం వెంక టరెడ్డి, సురంగల్ గ్రామ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అవతార్ మెహర్ బాబా కేంద్రశాఖ అధ్యక్షుడు రామకృష్ణయ్య

# విజయవంతంగా ముగిసిన అవతార్ మెహర్‌బాబా ఉత్సవాలు

### తన్మయత్వంలో బాబా ప్రేమికులు

### రెండు రోజులపాటు నిర్వహణ.. వేలాదిమందికి అన్నదానం

**రామాయంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో రెండు రోజులపాటు అవతార్ మెహర్‌బాబా ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. రామాయంపేటలో బాబా ప్రేమిక లందరూ కలిసి నూతనంగా అవతార్ మెహర్ బాబా భవనాన్ని నిర్మించుకొని ప్రారంభోత్సవం జరుపుకున్న విషయం పాఠకులకు తెలిసిందే.. బాబా ప్రేమికుల మధ్య శనివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేసుకున్నారు. శనివారం నుండి ఆదివారం సాయంత్రం వరకు నూతన భవనంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన బాబా ప్రేమికులతో భజనలు, ప్రసంగాలు, మహిళల గానాలు, కోలాటాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 9 గంటలకు సహవాస ప్రార్థనలు, హారతి, నమో మెహర్‌బాబాతో భజనలు, ప్రసంగాలు చేశారు. అవతార్ మెహర్‌బాబా భవనాన్ని ఆంధ్ర కేంద్ర అధ్యక్షులు బి. రామకృష్ణయ్య ప్రారంభించడం జరిగింది. మెహరాబాద్‌కు చెందిన మల్లిక్ బృందం, నాగపూర్‌కు చెందిన మాణిక్‌వుబాలే బృందం, హమ్మద్‌నగర్‌కు చెందిన మధుకర్ దాదర్, దీపక్ తాడె బృందం చేసిన భజనలు ఎంతగానో ప్రేమికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మెహర్‌ప్రసాద్‌రాజు, ఆజనార్ధన్‌రావు, మెహెర్‌నాథ్ కల్బూరి, శ్రీధర్, ఇందరూరి రామాగౌడ్, పి.బి. శ్రీశైలం, తోట శ్రీను, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, బచ్చు ప్రభాకర్, ఏలూరి రవి, ఎం శ్రీనివాస్, మురళి, రమణ, ఫోటో స్టూడియో బాలరాజు, తోట లక్ష్మిపతి, కందుకూరి నరసింహులు, కిరణ్, తోట కిరణ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. పలువురు చేసిన ప్రవచనాలు బాబా ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో బాబా ప్రేమికులు రామాయంపేటకు తరలించారు. సుమారు 400 మంది వరకు మహిళలు, 500 మంది వరకు పురుషులు హాజరు అయ్యారు. వీరందరికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడం కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు.



సమావేశంలో పాల్గొన్న బాబా ప్రేమికులు

## నేడు దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్‌లో ఈనెల 6న ఉదయం 9.30కి దివ్యాంగుల అత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల సంక్షేమ నాయకులు దండు శంకర్,కట్కూరి యాదగిరిలు తెలిపారు. అదివారం వారు విలేకరులతో మాట్లాడారు. అత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార శాఖ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని అత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో భూపతిరెడ్డి, బాలమణి, యాదగిరి, నారాయణ, నందం,కోటేష్, కైలాస్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు

### మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లిపై ఫోకస్

**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త**

మజ్లిస్‌కు కంచుకోట పాతబస్తీ..ముస్లింలే ఆ పార్టీ ఓటు బ్యాంకు. అక్కడ ఏ పార్టీ పోటీచేసినా మజ్లిస్ చేతిలో ఓటమి ఖాయం. అలాంటి చోట పాగా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. మజ్లిస్, బిఆర్ఎస్ బంధాన్ని వ్యతిరేకి స్తున్న ముస్లింలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మజ్లిస్‌లో ఇంటిపోరు ను.. ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు హస్తం నేతలు ఫోకస్ చేశారు.దీంతో ఈసారి తమదే విజయం అనే ధీమాతో ఉన్న కాంగ్రెస్..పాతబస్తీలో మజ్లిస్‌కు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ముస్లింలు కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తున్నారని ఆపార్టీ ధీమాగా చెప్పుకుంటోంది.

మజ్లిస్ ప్రాతినిధ్యం వహించే ఏడు సీట్లలో కనీసం మూడైనా దక్కించుకోవాలని కాంగ్రెస్ వూహాత్మకంగా వ్యవహ రిస్తోంది. మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలమైన అభ్యర్థులను బరిలో దించి, ప్రచారాన్ని మొదలు పెట్టింది. మలక్‌పేట నుంచి షేక్ అక్బర్, కార్వాన్ నుంచి ఉస్మాన్ బిన్ మహమ్మద్ అలి హజ్రి, నాంపల్లి నుంచి మహ్మద్ ఫిరోజ్‌ఖాన్‌లను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. మజ్లిస్‌లో అసమ్మతి నేతలను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. పాతబస్తీలో ఇప్పటివరకూ ముస్లింలు మజ్లిస్‌కు సపోర్టుగా నిలబడుతూ వచ్చారు. అయితే ఈసారి అలా ఉండదంటున్నారు కొందరు కాంగ్రెస్ నేతలు.

మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రచారం మొదలుపెట్టింది. మలక్‌పేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై ఎంఐఎం నేతలు దాడికి యత్నించడం కలకలం రేపింది. మసీదు దగ్గర ప్రచారం చేస్తున్నారని ఎంఐఎం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే వీడియోలు పరిశీలించిన పోలీసులు ఎంఐఎం నేతలపైనే కేసు నమోదు చేశారు. అటు కార్వాన్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్‌ను ఎంఐఎం నేతలు అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొని, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్ర రాష్ట్ర బలగాలు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయ త్నం చేశాయి. ఈ క్రమంలో తమకు ప్రాణహాని ఉందని కాంగ్రెస్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి పాతబస్తీలో అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను బరిలో దించుతాయి. కానీ అక్కడ మజ్లిస్‌ని కాదని.. ప్రచారానికి వెళ్లాలంటేనే చాలా కష్టమని పలువురు పేర్కొంటున్నారు.

# ఎవరు ఎన్ని వెర్రివేశాలు వేసినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు

## కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



అకులమైలారం గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్‌అర్

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవే వేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల పరిదిలోని గుమ్మడవెళ్ళి, అకులమైలారం, మీర్ఖాన్‌పేట గ్రామాలలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యాలయాలను ప్రారంబించి కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు తెలంగాణ ప్రజలు నమ్మి బిఅర్ఎస్‌కు 10 సంవత్సరాలు అధికారం ఇస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని విభజన హమీలను అమలు చేయడంలో కేంద్రంలో నరేంద్రమోధి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపైన ప్రజలు విసిగిపోయి కాంగ్రేస్ పార్టీవైపు చూస్తున్నారని ఎన్నికల ప్రచార కార్యక్ర మంలోబాగంగా కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాలకు వెలితే బ్రహ్మరథం పడుతున్నారని అనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అకాంక్షలను గుర్తించి అనాడు కాంగ్రెస్ అధినేత్రి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అధి కారంలోకివచ్చిన ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలనుగాలికి వదిలిం దని ప్రజల గోడువినే నాదుడు లేకుండా పోయారన్నారు. తెలంగాణలో కేవలం కేసిఅర్ కుటుంబ పాలన సాగుతుం దన్నారు. ఈ పరిస్తితులు మారాలంటే ప్రజారంజక పాలన కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాదిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ విజయాన్ని సోనియాగాందికి కానుకగా ఇవ్వడం జరుగుతుందన్నారు. దానికోసం కాంగ్రేస్ కార్యకర్తలు కష్టపడాలని ప్రజలవద్దకు వెల్లి పాలకుల వైఫల్యాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మరెడ్డి, మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఎస్ క్రిష్ణానాయక్, ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, దేపభాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి తో పాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కందుకూరు మండలం లేమూరు గ్రామంలో బాజపా ఎన్నికల ప్రచారం

# నియంత పాలనకు చరమగీతం పాడుదాం బాజపాను గెలిపిద్దాం

## జిల్లా భాజపా అధ్యక్షులు బిఎన్‌ఆర్

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** సోమ్మొక్కడిది సోకొక్కడిది అన్న చందంగా సిఎం కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యహరిస్తుందని జిల్లా బాజపా అధ్యక్షులు బొక్క నర్సింహ్మరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా మహేశ్వరం నియోజకవర్గం బాజపా అభ్యర్థి అందెల శ్రీరాములు తో కలిసి కందుకూరు మండలంలోని సరస్వతిగూడ, లేమూరు, తిమ్మాపురం, గుమ్మడవెళ్ళి గ్రామాలలో పార్టీ కార్యాలయాలను ప్రారంబించి బారీ ర్యాలీలను నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ది కార్యక్రమాలకు కేంద్రంలోని బాజపా నాయకత్వంలోని నరేంద్రమోది ప్రభుత్వం సమకూరుస్తున్న నిదులతో పేర్లు మార్చి పనులు చేపడుతు చేసే పనులు తమవిగా బిఅర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. ఈ రోజు గ్రామపంచాయతీలకు అందుతున్న నిదులు కేంద్రం అందిస్తున్నవేనని గ్రామాలలో మురుగు కాల్వలు, సిసి రోడ్లు, స్మశానవాటికలకు అందుతున్న నిదులు కేంద్రం నుండి వచ్చినవేనని పేర్కోన్నారు. ఇంకా జాతీయ రహదారులు వంటి అనేక పెద్ద నప్రాజెక్టులకు, పేదలకు ఇచ్చే సన్నబియ్యం సబ్సిడీ కేంద్రానివేనని పేర్కోన్నారు. ఇలా కేంద్రంనుండి పెద్దఎత్తున నిదులు సమకూర్చడం జరుగుతుందన్నారు. నిదులు నీల్లు నియామకాల పేరుతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిదులు కేసిఅర్ కుటుంబం జేబులో చేరుతున్నాయని, నీళ్ల పేరుతో నిదులు గుల్ల అయినాయని నియామకాలు అక్రమాలకు నిలయంగా మారాయని పేర్కొన్నారు. తెలంగాణలో నియంత పాలన అగాలంటే కేసిఅర్‌ను గద్దెదించాలని బిజెపిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములును గెలిపించి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపురం ముద్దుబిడ్డ కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డికి ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నియజకవర్గం కన్వీనర్ ఇ దేవేందర్‌రెడ్డి, పల్లె క్రిష్ణాగౌడ్, ఎంపిపి మందజ్యోతి పాండు, లక్ష్మన్, సాదమల్లారెడ్డి, కొంతం జంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, లతాబాబురావు, బాలరాజు, ఎల్లారెడ్డి, బిక్షపతి, రమేష్ గౌడ్, మహేందర్, అశోక్‌చ అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారు



ఇంటిటి ప్రచారంలో బాగంగా బిఅర్ఎస్ నాయకులు ప్రజలను కలుస్తున్న దృశ్యం

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** పనిచేసే వారికి ప్రజలు పట్టం కడతారని మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో బిఅర్ఎస్‌న ప్రభుత్వం ఈ ప్రాంతంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే సబితారెడ్డిని గెలిపిస్తాయని బిఅర్ఎస్ నాయకులు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వట్నాల శోభా ఈశ్వర్‌గౌడ్‌లు పేర్కోన్నారు. బిఅర్ఎస్ అభ్యర్థి పి సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా గ్రామాల వారిగా నిర్వహించిన ఎన్కిల ప్రచారంలో వారు మాట్లాడారు. ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే అధర్షంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందం గా ఉన్నారని ప్రజలకు ఉపాది అవకాశాలు పెరిగాయన్నారు. మళ్లీ కేసిఅర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. మంత్రి సబితారెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతానికి ప్రభుత్వం మెడికల్ కాలేజీ, మెట్రో రైలు, లాకాలేజీ, పరిశ్రమలు రానున్నాయని మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటేద్దా మహేశ్వరంను ప్రగతి బాటన నిలుపుదాం అన్ననినాదాలు ప్రజలతో కలిసి వినిపించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు పిఎసిఎస్ చంద్రశేకర్, చిరసాయిలు, లక్ష్మినర్సింహ్మరెడ్డి, గండునర్సింహ్మా, కాకిరాములు, క్రిష్ణారెడ్డి, లచ్చానాయక్, వెంకటేష్, అనంద్, మేఘనాద్‌రెడ్డి, పాండు, రాజేందర్‌రెడ్డి, రాజశేకర్‌రెడ్డి, గండు నర్సింహ్మా, విఘ్నేశ్వర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, గణేష్‌రెడ్డి, అశోక్, దీక్షిత్‌రెడ్డి, కార్తీక్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, శ్రీదర్, శేకర్‌రెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మిత్రుని కుటుంబసభ్యులకు రూ.లక్షా50వేల డిపాజిట్ బాండ్ అందజేస్తున్న దృశ్యం

# స్నేహితుని కుటుంబానికి చేయూత

**వర్గల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామానికి చెందిన గుడ్ల వినయ్‌కుమార్‌గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తునికిఖాల్సా గ్రామంలో 2000-01 విద్యా సంవత్సరంలో వినయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు 10వ తరగతి విద్యనభ్యసించిన తోటి స్నేహితులు విషయం తెలుసుకొని వినయ్‌కుమార్‌గౌడ్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుడు వినయ్‌కుమార్‌గౌడ్‌కు ఇద్దరు కూతుర్లు ఉండడంతో వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం తలా కొంత జమచేసి రూ.లక్షా 50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అతని భార్యకు అందజేసినట్లు తెలిపారు. అలాగే వారితో పాటు చదువుకున్న మరో మిత్రుడు మీనాజిపేట గ్రామానికి చెందిన కీసరి గణేష్ పక్షవాతంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి రూ.20,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నాగేష్, నర్సింగరావు, శ్రీనివాస్, గణేష్, రవీందర్, ప్రవీణ్, అంజిరెడ్డి, బీరమ్మ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన కోరంపల్లి లక్ష్మీ గుండెపోటుతో శనివారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎర్రగొల్ల మురళీ యాదవ్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పైతర బూత్ అధ్యక్షులు కోరంపల్లి సురేష్, కుమ్మరి భిక్షపతి, మండల జనరల్ సెక్రటరీ పుట్టి ప్రకాష్, ప్రవీణ్, ఆంజనేయులు, మాణయ్య, పున్ని దాస్ తదితరులు ఉన్నారు.

## మల్లన్న అలయానికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి అదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు భారీగా తరలిరావడంతో అలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు స్వామి వారికి నిత్య పూజలు, పట్నాలు, అభిషేకం, కళ్యాణం, బోనాలు తలనీలాలతో మొక్కులు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందుల కలగకుండ ఈవో బాలాజీ తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, సూపరిటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. కాగా సౌత్ సెంట్రల్ రైల్వేల హైదారాబాద్ అధికారులు, సిబ్బంది స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అతిధి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్‌రూరల్,నవంబరు5,ప్రభాతవార్త**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ బోదించేందుకు అతిధి అధ్యాపక పోస్టు నియామమం కోసం అర్హులైన పోస్ట్ గ్రాడ్యుయేట్, నెట్,సెట్,పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో కోరారు.ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో పాటు ధరఖాస్తులను ప్రభుత్వ కళాశాల కార్యాలయంలో ఈనెల 7వ తేదీ సాయంత్రంలోగా అందించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 8వ తేదీన ఉదయం 10గంటలకు ఇంటర్వూ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## విజ్ఞాన్, శాతవాహన జూనియర్ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు మోహన్‌నాయక్

**హుస్నాబాద్, నవంబరు 5,ప్రభృాతవార్త :**

హుస్నాబాద్ పట్టణంలో గతంలో నిర్వహించిన విజ్ఞాన్,శాతవాహన జూనియర్ కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాలలు మూతపడిన తర్వాత అందులో చదువుకున్న విద్యార్థుల రికార్డులను నిబందనల ప్రకారం డిఐఈవో,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అప్పగించాల్సి ఉండగా రికార్డులు వారివద్దనే ఉంచుకున్నారని అదే కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా వెరిఫికేషన్‌కొరకు కావాల్సిన రికార్డు,బోనఫయిడ్ సర్టిఫికెట్లను వారికి ఇవ్వాలని వెల్తే ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు నునావత్ మోహన్‌నాయక్.విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ కళాశాల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి అభినందనీయం

## లక్ష్మణ్ నాయక్

**తార్నాక, నవంబర్ 5 ప్రభాతవార్త:** బంజారాల అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి అభినందనీయ మని తమ మద్దతు బీఆర్ఎస్‌కె ఉంటుందని ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగా శాఖ రాష్ట్ర అధ్యక్షులు బదావత్ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ.యూలో మాట్లాడుతూ గిరిజనులకు సీఎం కేసీఆర్ ఇస్తున్న సంక్షమ పథకాలకు తాము ఆకర్షితులమై ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతునివ్వడంతో పాటు తాము ప్రచారం చేస్తామని వెల్లడించారు. తండాల్లో మా రాజ్యం అని 2456 తండాలను గ్రామ పంచాయితీలుగా చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి తమ జీవితాల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకొని బ్రతుకుతున్న పోడు భూములకు హక్కు పత్రాలను ఇచ్చి వారి బతుకుల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. తమ అభివృద్ధి కోసం కృషి చేసిన బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మాజీ ఎంపీ సితారాం నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు డా. కరాటే రాజు నాయక్‌లకు తమ కృతజ్ఞతలన్నారు. కరాటే రాజు ఆద్వర్యంలో 33 జిల్లాల్లో 100 నియోజక వరాల్లో ప్రచారం చేసి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు తీర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రవీందర్ రాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి సివా నాయక్, ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్‌తో పాటు 22 జిల్లాల అద్యక్ష్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మారథాన్‌లో పాల్గొన్న సచిన్ టెండూల్కర్

**హైదరాబాద్ నవంబరు 5 ప్రభాతవార్త** గచ్చిబౌలి స్టేడియంలో హైదరాబాద్ ఆఫ్ మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచిన్‌తో పాటూ బ్యాట్మింటెన్ కోచ్ పుల్లెల గోపిచంద్ పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా జెండా ఊపి 20కె, 10కె, 5కె విభాగాలత్లో మారథాన్ నిర్వహించారు. సచిన్, గోపిచంద్‌తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున యువత ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్పంచుకోవడం, ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## వ్యక్తిగత దూషణలు, విమర్శలు నేరమే ఉల్లంఘనులపై పౌరులు ఫిర్యాదు చేయొచ్చు

**హైదరాబాద్ నవంబరు 5 ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది. ఎన్నికల వేడి రాజుకుంది. పార్టీలు ప్రకటించిన అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేస్తున్న వారు ప్రచార పర్వానికి సిద్ధమయ్యారు. కొన్ని నియోకవర్గాల్లోని కొందరు అభ్యర్థులు లక్ష్మణరేఖ దాటుతున్నారు. ఇటీవల కుత్బుల్లాపూర్‌లో ఒక టీవీ ఛానల్ నిర్వహించిన అభ్యర్థుల చర్చా వేదికగా ఇరు పార్టీల అభ్యర్థులు వాగ్వాదం..దాడుల వరకు వెళ్లడం తీవ్ర చర్చనీయాంశమైంది. తాము గెలిస్తే ప్రజలకు, సమాజానికి ఎటువంటి ఉపయోగకర పనులు చేస్తామో చెప్పుకోవాలి. ఇలా కాకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం, కుల, మత పరమైన ఉద్రేకాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం నిషేధం. అభ్యర్థు లెవరైనా అలా ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు.దీనికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు, యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

### అభ్యర్థులూ..హద్దులు దాటొద్దు..

-అప్పటికే ఉన్న విభేదాలను మరింత రెచ్చగొట్టేలా, పరస్పర ద్వేషాన్ని పెంచేలా ప్రసంగించడం, కులాలు, జాతుల మధ్య మతపరమైన, భాషాపరమైన ఉద్రేకాలను సృస్టించేలా ఏ పార్టీ అభ్యర్థులు ప్రవర్తించకూడదు.

-ప్రత్యర్థి పార్టీ విధానాలు, కార్యకలాపాలపై మాత్రమే విమర్శలు పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితంపై విమర్శలు పరిహరించాలి. అనవసర ఆరోపణలు, వక్రీకరణలపై విమర్శలు చేయకుండా ఉండాలి.

## తెంగాణలో ఓట్ల వ్యాపారాన్ని అరికట్టండి

### డబ్బు,మద్యం, ప్రలోభాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిఈవోకు ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక విజ్ఞప్తి

**సైఫాబాద్,నవంబర్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు,అభ్యర్థులు చేసే ఓట్ల వ్యాపారాన్ని పూర్తి అరికట్టాలని సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్టు సంఘాలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ప్రతినిధులు రాష్ట్ర ఎన్నికలప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెండరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆలిండియి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ కే.కోటేశ్వర్‌రావు,తెలంగాణరాష్ట్ర జర్నలిస్ట్స్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంచిన్న వెంకటేశ్వరరావు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం వెంకటేశ్వర్లు తదితరు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

### ఇంటింటి ప్రచారంలో అర్చనారెడ్డి

**పూడూరు,నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంకోసం అహర్నిషలు కృషిచేసే తన సోదరుడు పరిగి బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డిని తిరిగి ఆశీర్వదించాలని అతని సోదరి అర్చనారెడ్డి అభ్యర్థించారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ,మిషన్‌భగీరథ తదితర ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చూశామని వివరించారు.ఎమ్మెల్యేగా పనిచేసిన తన సోదరుడి పనితీరు బాగుండడంవల్లనే మళ్లీ బిఆర్ఎస్‌పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేసిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపించుకొని మిగిలిపోయిన అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,జడ్పీటీసి మేఘమాలగుప్తా,మండల పరిషత్తు మాజీ వైస్ ప్రెసిడెంట్ మాణిక్యంగౌడ్,ఎంపిటిసి యాదమ్మ,మండల పార్టీ నాయకులు అమీర్‌అలీ,సయ్యద్ గౌస్, పోచయ్య, నరేష్, షయంబాన్, వలువురు యువజన,మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి తదితరులు



ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న దృశ్యం

# హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం అందించిన రంగధాంపల్లి రెడ్డి సంఘం నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డుకు చెందిన కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డిల అధ్వర్యంలో అదివారం మంత్రి హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసి మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సుకు అందించారు. ఈ సందర్భంగా రేణుక తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజనర్సులు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ అశీస్సులతో మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రానికే అదర్శంగా నిలుపారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత బిఅర్ఎస్ సర్కారుకే దక్కుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో లక్ష 50 వేల మెజార్టీని అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన బిఅర్ఎస్ సర్కారుకు అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ దుర్గారెడ్డి, ముత్యాల కనకయ్య, వంగ అంజిరెడ్డి, నిమ్మ మధుసూదన్‌రెడ్డి, వంగ వెంకటరాంరెడ్డి, నిమ్మ ప్రతాప్‌రెడ్డి, నిమ్మ కిష్టరెడ్డి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ సాయిరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, నిమ్మ ముత్యంరెడ్డి, వంగ రాజిరెడ్డి, వంగ రాజశేఖర్‌రెడ్డి, చెప్యాల శ్రీకాంత్రెడ్డి పాల్గొన్నారు.